ESTD. 1930 ప్రతి 3 అణాలు REG. No. M. 3152

# జమీన్ రైతు

సంపుటి — 23
సంచిక — 7
★
16—2—51
శుక్రవారం

మేనేజింగ్ ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు. ★ నెల్లూరు ★ సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి.

## ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ నిర్మాణంలో ఐక్యతాయత్నానికి పురిటిలోనే సంధి! ★

పురిటిలోనే సంధి కొట్టింది అనాలి ఆంధ్ర కాంగ్రెసు వాదులు ఐక్యతనుకూర్చ చేసిన ప్రయత్నాల ఫలితాన్ని ఒక్కమాటలో చెప్పాలంటే.

సామరస్య ప్రయత్నాలు విజయవంతం కావాలంటే యిరుపక్షాలవారు తమలోగల బలహీనతను, బలములను గుర్తించుకొని ప్రతిపాదనలను చేసుకోవాలి, అదృష్టిలోనే వాటిని అమలుపరచుకోవాల ఆనాడే నిర్దుష్టమైన ఫలితాలు కలుగుతాయి.

అంతేగాని ఎదుటివారు బలహీనులని, జాలి, దయాదాక్షిణ్యములతో వారికి అస్తిత్వముకల్పించ బోతామనే భావంతో జరిపే సామరస్య ప్రయత్నాలు విఫలమవుతాయి. ఇద్దరిలో ఏ ఒక్కరికి యీ న్యూనతా భావం ప్రత్యర్థిపైవున్నా ప్రయత్నాలు నిష్ప్రయోజనములే.

ఆంధ్ర కాంగ్రెసు వాదులలో ఐక్యతకోసం యిటీవల జరిగిన ప్రయత్నాలు విఫలము కావడానికి నం రంగా కళాగార్లు అమలా పరచాలనే సదభిప్రాయం కలిగించడం వరకు ప్రయోజనపడింది.

అసలు ఐక్యతా తీర్మానం రాకముందు నుంచే రంగాగారికి బెజవాడ గోపాలరెడ్డిగారికి తరళ ప్రశ్నలువేస్తూ వుత్తరంవ్రాసి వారికి కల్పుకొని సంభాషించాలనే ఉద్దేశమును తెలియ పర్చడం జరిగిందని, అందుకు రంగాగారు ఎన్నికలయిన తర్వాత కల్పుకొనగలననీ ప్రత్యుత్తరం యివ్వడం జరిగిందని అంటారు.

గోపాలరెడ్డిగారి ప్రయత్నాలకు వారి వర్గీయుల అంగీకారంవున్నట్లు కనపడదు. మరి కొందరు యీ విషయం ప్రసక్తికి తెచ్చి ఆయన ఒక్కడూ పెడతాడా, ఎంత మంది ఆయనతో వున్నారేం, అని వాఖ్యానించినట్లు తెలుస్తోంది. అందుచేత వర్గంయొక్క అంగీకారంతో కాకపోయినా తర్వాతవారిని ఒప్పించవచ్చుననే సహృదయంతో వారు రంగాగారికి వుత్తరంవ్రాసినట్లుంది. గోపాలరెడ్డిగారి అప్తులలో చాలామందిముగా కనపడుతుంది.

గ్రూపులేదంటూనే వివిధజిల్లాలలోగల వారి పక్షంవారందరూ మద్రాసులో సమావేశమై మంతనాలు జరిపారు. చీరాలలోనూ, విజయవాడలోనూ వారు అధ్యక్ష ఎన్నికలలో ఓడిపోయినందుకుగల కారణాలను పరిశీలించుకొన్నారు. ఈ ఎన్నికలలో తమవారెవరు, పైవారెవరు అనే విషయం చర్చించుకున్నారు. అధ్యక్ష స్థానమునకు ఎవరినిఅభ్యర్థిగా వుంచాలనోతినుకున్నారు. చంద్రమౌళి, కళా, గోపాలరెడ్డి ముగ్గురుతో ఒక కమిటీ వేసి, అధ్యక్ష అభ్యర్థి నియామకము చేయమన్నారు.

ఎందుకంటే చివరక్షణంవరకు అధ్యక్ష అభ్యర్థి ఎవరో తెలియకపోవడంచేత చీరాల ఎన్నికలో మంత్రివర్గీయులు దెబ్బతిన్నారనే నమ్మకం వారిలో వుంది. అందుచేత యీసారి ఆ తప్పుచేయకుండా వుండాలనే వారి ప్రయత్నం.

జిల్లాలవారిగా మంత్రివర్గీయుల బలాబలాలు అంచనా క్రిందివిధంగా ఉంటుందట:—

| జిల్లా | మంత్రి వర్గం | రంగాగారి వర్గం |
|---|---|---|
| శ్రీకాకుళం | 11 | 13 |
| విశాఖ | 15 | 4 |
| తూ. గోదావరి | 15 | 4 |
| ప. గోదావరి | 11 | 4 |
| తూ. కృష్ణ | 5 | 2 |
| ప. కృష్ణ | — | 8 |
| నెల్లూరు | 11 | 5 |
| మద్రాసు | 2 | 2 |
| బళ్ళారి | — | 4 |
| * కర్నూలు | 1 | 2 |
| చిత్తూరు | 8 | 5 |
| కడప | 5 | 6 |
| అనంతపూరు | 4 | 7 |
| ఎక్స్ ఆఫిషియో | 1 | 2 |

[*ఈ లెక్కలు వేసినప్పుడు కర్నూలులో 3 ఫలితాలుమాత్రం ప్రకటింపబడివుండినవి]

—రెండవ పేజీలో

## పోటీయేవుంటే, ఎవరెన్ని లెక్కలువేసినా రంగాగారికే పూర్తిబలమున్నది ★★

నిస్సంశయంగా పై రెండు కారణాలు వర్తిస్తాయి.

అహమ్మదాబాదులో సమావేశమయిన అఖిల భారత కాంగ్రెసు సంఘముచేసిన ఐక్యతా తీర్మా రంగాగారితో గోపాలరెడ్డిగారు సంప్రదింపులు సాగించడం మంచిదనుకొనేవారున్నారు.

మొదటిసారి రంగాగారు నాగపూరు వినూనా త్రియంలో గోపాలరెడ్డిగారితో యీ విషయాలను ప్రస్తావించితే ఆయన తన ఒక్కడివల్ల కాదని అన్నాడట. అంటే ఆనాటికి రంగాగారితో మనంగా ఎందుకు రాజీకోరాలి, అనే తన వర్గీయుల వాదనను యిష్టంలేకపోయినా ఒప్పుకోవల్సివచ్చింది గోపాలరెడ్డిగారు. ఇది మొదటి పర్యాయం.

కాని రంగాగారు యిచ్చారంటున్న ప్రత్యుత్తరమునుబట్టి ఆయనకు పెద్ద మెజారిటీ ఎన్నికలలో రావచ్చునని, ఆయన ఆ బలం ఆధారముగా సంభాషించవచ్చుననుకున్నట్లు కనపడుతుంది. ఐక్యతా ప్రయత్నాలు విఫలతపొందడానికి యిది రెండోసారి.

అనంతరం అఖిలభారత కాంగ్రెసు సంఘ తీర్మానంపై రంగా, కళాగార్లు చేసిన సంభాషణలు.

కళా యిటీవల మద్రాసు వచ్చినప్పుడు యీ విషయమై మంత్రివర్గీయుల దృక్పథం తేలిపోయింది

"గతం మిథ్య, పలాయనంమిథ్య" అని తన గ్రూపు లేదేలేదని అన్నారు. తనకు రంగాగారి రాజీ ప్రతిపాదనలు అంతంత తెలవన్నారు.

కాని ఆ ప్రకటన వెనుక మంత్రివర్గీయులకు తమకు బలముగలదనే అఖండవిశ్వాసము స్పష్ట

### రాష్ట్రకాంగ్రెసు ఎన్నికలు

—చిత్రగుప్తుడు

తిరుపతి ఎన్నికల నాటక నిషాద ఘట్టమే నిజమైతే యస్. కె. పాటిల్ తల వంచుకోవలసినదే!

* * *

ఉదయగిరి ఎలక్షన్ కోసమే తాసిల్దారు స్టే జరిగివుంటే ఏ. సి. రెడ్డి సమాధానం చెప్పవలసిందే!

* * *

మాచేగుంట కథలో వైస్‌ప్రెసిడెంటు తిలదూర్చింది నిజమైతే కోదండరామిరెడ్డి మనస్సు నొచ్చుకోవలసిందే!

* * *

దరిశి భోగాతంలో మహానంద ఆప్రక్కతల, ఊపరికి— కాన్పు చాచింది నిజమైతే జమీన్‌రైతుతోపాటు ఆ డివిజనులోని కమ్మ ప్రతిభావముగూడా చెంపలువేసుకోవలసిందే!

### జమీన్ రైతు

పత్రికటన రేట్లు హెచ్చింపు

పత్రికకు అత్యవసరమైన 'న్యూసుప్రింటు'కు కరువునంభవించడము: దానిమూలంగా కంట్రోలువచ్చి ధరలు ఆకాశాన్నితాకడం అందరు ఎరిగిందే. అదీగాక పత్రికలకు అవసరమైన యితర పరికరాల ధరలుగూడా విపరీతంగా పెరిగిపోయ్యాయి. దానివల్ల, పత్రిక కయ్యే ఖర్చు భరించలేక, విధిలేక 1951 మార్చి మొదటివారంనుండి 'జమీన్‌రైతు' ప్రకటనరేట్లను హెచ్చించక తప్పడంలేదు: 23 సంవత్సరాల సేవలో ఆంధ్రదేశంలోని ప్రతిపల్లెను తొంగిచూచే 'జమీన్‌రైతు'లో ప్రకటన చేయడంవల్ల కలుగ గల ప్రయోజనాన్ని వేరుగాచెప్ప నవసరంలేదు. మా ప్రకటనదార్లు యీ క్రొత్తరేట్లను గమనించి, మునుపటి ఆదరాన్నే చూపగలరని ఆశిస్తున్నాము.

: క్రొత్త రేట్లు :

| | |
|---|---|
| పూర్తి పేజీ .... .... | 180—0—0 |
| ఒకకాలం యించి ... .... | 3—0—0 |
| మొదటిపేజీ ఒకకాలం యించి .... | 4—8—0 |
| నలుపు, అదనంగా ఒక రంగు యించి | 4—8—0 |

# ★ కాశ్మీర్ సమస్యాపరిష్కారానికి అమెరికా పుర్రచెయ్యి అడ్డుపెట్టింది!

మూడుసంవత్సరాల ఆరుమాసములు గడిచి పోయాయి, పాకిస్థాన్ కాశ్మీర్ పై దురాక్రమణ జరిపి — మూడు సంవత్సరాలు దొర్లిపోయాయి, కాశ్మీర్ సమస్యపై ఐక్యరాజ్యసమితికి, భారత దేశం ఫిర్యాదుచేసి.

మూడేళ్లు గడిచిపోయినా, ఐక్యరాజ్యసమితి కాశ్మీర్ సమస్యను ఇంతవరకు కడతేర్చలేకపో యింది-కనీసం, "కాశ్మీర్‌లో పాకిస్థాన్ దురాక్రమణ జరిపిందనేతీర్మానాన్ని" అయినా సమితి చేయలేకపోయింది.

ప్రత్యేక పర్యవేక్షకులను, మధ్యవర్తిసంఘాలను, పరిశీలకులనుపంపుతూ, లక్షలకొలదిధనాన్ని, అమూల్యమైన కాలాన్ని వృధాపరుస్తూ కాశ్మీర్ కాష్టాన్ని ఆరిపోనియ్యకుండా చూస్తున్నది—ఐక్యరాజ్య సమితివలన కాశ్మీర్ సమస్య పరంగా ఇండియా పాకిస్థాన్‌లకు లభించిన ప్రయోజనం ఇది...!

ప్రత్యక్షంగా కనపడుతూవున్న సత్యాన్ని గుర్తించి, న్యాయమైన తీర్పును ఇవ్వలేని ఐక్యరాజ్యసమితి దుర్బలవిధానాన్ని చూచి, భారతదేశం దాని నిష్ప్రయోజకస్థితిని ప్రపంచంఎదుట ఏనాడో, కుండ బద్దలుకొట్టినట్లు బ్రద్దలుకొట్టి వలసివుండేను—కాని, ప్రపంచ శాంతినికోరుతూ, అట్టిశాంతిని, ఎన్నిలోపాలువున్నా ఐక్యరాజ్య సమితిద్వారానే సాధించాలని ఆశపడుతూవున్న భారతదేశం, అట్టినిర్ణవిధానానికి పూనుకోవలేదు. పైగా,అనేక వ్యయప్రయాసలను భరిస్తూ కాశ్మీర్ సమస్యను ఐక్యరాజ్యసమితి సమక్షంలోనే అట్టేవుంచింది.

కాని, భారతదేశం అనుసరిస్తూవున్న ఈమంచితనాన్ని, సత్యమార్గాన్ని ఐక్యరాజ్యసమితి దుర్వినియోగపరుస్తున్నది. ఇట్లు దుర్వినియోగపరచడానికి అమెరికా, బ్రిటన్‌లు ముఖ్య కారకులై వున్నాయి.

అటు అమెరికాకు, ఇటు రష్యాకుకూడా లొంగిపోక, మధ్యేమార్గాన్ని అనుసరిస్తూ, శాంతివాదాన్నే ఎలుగెత్తి చాటుతూవున్న నేటి నెహ్రూగారి వైదేశిక రాజనీతిలో మార్పురానంత కాలం అమెరికా, కాశ్మీర్ సమస్యను పరిష్కారం కానివ్వదు—భారతదేశం అమెరికాపాటకు తాళం వేయడానికి ఆమోదించిన ఉత్తరక్షణంలో కాశ్మీర్ సమస్య తేలిపోవడానికి ఏలాటి అడ్డంకులు వుండవు. కారణం? "లండన్ డైలీ వర్కర్" పత్రిక వ్రాసిన వార్తలప్రకారం—

"....రష్యాతో రానున్న యుద్ధానికి గాను-అమెరికా అనేక సైనిక కేంద్రాలను నిర్మించుకున్నది. అమెరికా మిలిటరీశాఖ ఈ పనిమీదనే ఇటీవల మధ్యప్రాచ్య సంచారం బయలుదేరింది. మధ్యప్రాచ్యంలో ఇటీవల విమానాశ్రయాలు విరివిగానే నిర్మింపబడుతూవున్నాయి. రష్యాకు దక్షిణ సరిహద్దుల్లో మిలిటరీ రక్షణ స్థావరాలు నిర్మింపబడాలంటే, మధ్యప్రాచ్యంలోనేగాక,-కాశ్మీర్, నేపాల్ మొదలైన తావులందుకూడా కొన్ని నిర్మింపకావాలి... ఈవ్యూహంలోనే నేటి అమెరికా రక్షణశాఖ, వైదేశికశాఖకూడా కృషిచేస్తున్నాయి—"

ఈకృషిసాగి, అమెరికారక్షణవలయం పూర్తికావాలంటే, కాశ్మీర్‌లోను, తదితర చోట్లను కూడా అమెరికాకు అధికారం లభ్యంకావాలి. అట్టిఅధికారాన్ని, కనీసం అవకాశాన్ని ఇవ్వడానికి భారతదేశం సిద్ధంగావుందా? అని ఆలోచిస్తే నెహ్రూగారి రాజనీతి ఇట్టి కుమార్గాలకు చోటు కల్పించేదికాదని ఏనాడో స్పష్టమైవుంది. కాగా అమెరికా ఈ సమస్యపట్ల పెద్ద చిక్కులోనే పడింది—ఏమంటే?

కాశ్మీర్ ఇండియాకు దఖలుపడటం అమెరికాకు ఇష్టంలేదు. లేదా దానిని పాకిస్థాన్‌కు ముట్టజెప్పగల అవకాశాలు కనపడటంలేదు—ఇక తన ఆశను ఈడేర్చుకోనగలదారి ఏమున్నది?—ఇది తేలనంతవరకు, అమెరికా కాశ్మీర్ సమస్యను పరిష్కారం కానివ్వదు.

ఐతే, ఇట్టి ప్రతిష్టంభనకు గురియైవున్న ఈ సమయంలో పాకిస్థాన్, కాశ్మీర్ విషయమై మరో గట్టిప్రయత్నంచేయాలని ఆశపడుతున్నది. కాబూల్ పెత్తు రాజ్యాలద్వారా తనఆశ నీడేర్చుకో యత్నించిన లియాఖత్ అలీఖాన్ ఆప్రయత్నం వ్యర్థంకాగా, ఇప్పుడు మరో యుద్ధానికే సన్నద్ధమవుతున్నాడని, ఇటీవల కొన్ని విదేశపత్రికలు కొత్తవార్తలను ప్రకటించాయి.



# ★ యూగోస్లావియాలో కమ్యూనిస్టులమధ్య 'సుందోపసుందుల యుద్ధం'?

"ఇస్లాముకు ప్రమాదం" అనే నినాదాన్ని లేవనెత్తి కాశ్మీర్‌పై కొండజాతులవారిని ఉసిగొల్పడానికి, సరిహద్దులలో గత రెండుమూడు మాసాలుగా, పాకిస్తాన్ సైనిక నాయకులు కృషిచేస్తున్నారు. పఠాన్లలో పాకిస్తాన్‌పట్ల వ్యతిరేకభావం లేకపోయినట్లయితే, ఈ పాటికి వీరి యత్నాలు కొనసాగివే. అటు అఫ్ఘనిస్థాన్ కూడా పాకిస్థాన్‌కు పక్కలో బల్లెంలా పరిణమించింది. లేకపోతే, పాకిస్థాన్ నాయకులు ఇంతకాలం వేచివుండేవారుకాదు—అసలు వేచివుండలేరు కూడాను. కారణం? పాకిస్థాన్ ఏర్పడినది మొదలుగా, దేశంలో ఇంతవరకు ఒక్క అభివృద్ధి కార్యక్రమమైనా అమలుజరిగి వుండలేదు. పెరిగిపోతున్న ఇండియా ఆశేషకొట్టు మందుకు పోతున్నది. ఇందువల్ల ప్రజలలో ప్రభుత్వాధినేతలమీద ప్రతీప భావం బైలుదేరకుండా వుండవలెనంటే, "యుద్ధం" వంటి సమస్య కొకదానిని కల్పించి, వారి దృష్టిని మళ్లించవలసివున్నది. అందుకోసం పాకిస్థాన్ నాయకులు కాశ్మీరు సమస్యను అవసరం వచ్చినప్పుడు కెక్కిరిస్తూవుంటారు... ఇక త్వరలోనే "మత యుద్ధం" కాశ్మీరులో కల్పించలేకపోతే, పాకిస్థాన్ నాయకులకు చాలా ఇబ్బందులు కలుగుతాయి..."

పాకిస్థాన్ యుద్ధయత్నాలను ఇట్లు రహస్యంగా సాగిస్తూవున్న ఈ సమయంలో —అటు ఐక్యరాజ్య సమితిలో అమెరికా, బ్రిటనులు

—తరువ 10 వ పేజీలో

## వినదగిన విషయాలు

● రష్యాకు సైనికబలం మాత్రమే అపారంగావున్నదని ప్రపంచం భావిస్తూవుంటుంది. కాని, ఊరల్ పర్వతశ్రేణికి ఉత్తరాన, సైబీరియా ప్రాంతంలోను. రష్యా బ్రహ్మాండమైన అటామిక నిర్మాణ కేంద్రాలను నిర్మించి పనిచేస్తున్నది. వీటిలో, మాజీ నాజీసైనికులు అహోరాత్రాలు కష్టపడి కృషిచేస్తున్నారు.

● అరువు, కవులుపట్టంక్రింద అమెరికా పరోపాదేశాలకు అందిచ్చిన నష్టములలో వ్యాపారంకు వాణిజ్య ఒడంబడికలక్రింద. రష్యాకు చేరుకున్నాయట!

● మూడో ప్రపంచ యుద్ధంవస్తే - ప్రష్యాను తన సైనికాధికారంక్రింద వుంచుకోటం దుకు రష్యా పశ్చిమాచేత అంగీకరింపజేసింది.

● వివిధదేశాలలో రష్యాకు గూఢచారులుగా పనిచేస్తున్నవారు (కమ్యూనిస్టు ఏజెంట్లు) సుమారు ఎనిమిది కోట్లమంది వున్నారట!

'శంకర్ బ్రాండు' పోర్టులాండు సిమెంటునే
మీ ఉన్నత కట్టడములకు ఉపయోగింపుడు

| సిమెంటులోయున్న ఉన్నత గుణములు తెల్పుకోవాలంటే కట్టడములు, పూతలు, పగుళ్లు పోయకుండా గట్టిగాయుండుటయే దృష్టాంతము | ఈ సిమెంటు ఉపయోగింపబడిన తర్వాత 3 గం॥ 8 ని॥ మొదలు 4 గం॥ 28 ని॥ లోపల గట్టిబడును |
|---|---|

అనుభవము లేనివారు పై విషయములు పరిశీలించి
యీ సిమెంటు వుపయోగించి తృప్తిచెందుడు

— డిస్ట్రిబ్యూటర్లు —

మం.రడుగు పెంచలయ్య శెట్టి అండ్ బ్రదర్స్
సంతపేట ::: నెల్లూరు

☞ గమనిక:- ఖాళీసంచులు వాపసు యిచ్చినయెడల సంచి 1.కి రు 0-6-0 లు వంతున క్రయము యివ్వబడును.



# నెల్లూరు వుత్తరాలు

విమర్శకుడు

## గోపాలరెడ్డిగారి సంచారం

21—2—51

ఉ. 9 గం. కు సూళ్ళూరుపేట; ఉ. 10 గం కు నాయుడుపేట; మ 12 గం. వెంకటగిరి, వెంకటగిరిలో మకాం; సా. 4 గం|| కు రాపూరు; సా. 6 గం|| కు పొదలకూరు; సా. 7-30 కి నెల్లూరు, నెల్లూరులో రాత్రి మకాం.

22—2—51

ఉ|| 9 గం|| లకు వింజమూరు; ఉదయగిరి మార్గంలో పల్లెలు చూచుకొంటూ మ 12 గంటలకు ఉదయగిరి; మ. 2-30 కు దుత్తలూరు, మ. 4 గంటలకు పామూరు; కందుకూరు మార్గంలో గ్రామాలుచూచుకొంటూ కందుకూరుకి రా. 8 గంటలకు; రాత్రి కందుకూరులో మకాం:

23—2—51

ఉ|| కనిగిరిపోయే దారిలో పల్లెలు చూచుకొంటూ ఉ 8-30 గంటలకు కనిగిరికి చేరుట వేములపాడుసత్రం కోడ్డుమీదుగా 12 గం|| కు పొదిలి, 3 గం|| కు పొదకమూరు, 4 గంటలకు దర్శి; సా|| 6 గం|| కు కురిచేడు, రాత్రి అక్కడే బస:

24—2—51

ఉ 11 గం. కు ఉలవపాడు అక్కడ మధ్యాహ్నం బస; సా|| 5 గం. కు కావలి; రా. 7-30 గం. కు నెల్లూరు, నెల్లూర్లో రాత్రి మకాం.

25—2—51

ఉ 7 గం|| కు బయలుదేరి మద్రాసుకువెళ్తారు.

* * *

## గని ప్రమాదం

రాపూరు తాలూకా పొక్కిందుల ఆంజనేయ మైకామైనులో, 14 తేది ప్రేలుడువల్ల 5 మంది తీవ్రంగా గాయపడ్డరు. వారిని ఆరాత్రి నెల్లూరు పెద్దాస్పత్రిలో చేర్చగా. వారిలో రాపక అంకయ్య అనే అతను అప్పుడే చనిపోయ్యాడు. మిగత వలుగురిస్థితి ప్రమాదకరంగాలేదని తెలుస్తున్నది.

## కమ్యూనిష్టు పరారి

యిదివరలో పట్టుబగలు కావలి కోర్టునుండి పోలీస్ కళ్లలో దుమ్ముకొట్టి పరారై, తర్వాత ఎంతో కష్టంమీద దొరికిన శేగుంటపాడు కమ్యూనిష్టు మదిటిగొల్ల పాల్, తిరుగా 12 తేది రాత్రి గూడూరు జైలునుండి, మరొకఖైదీతో తప్పించుకొని పోయాడట.

సమర్థుడని పేరు తెచ్చుకొన్న విజయరంగనాయుడు గారి హయాంలో ప్రభుత్వానికి తీరని అప్రతిష్టను కలిగించే యీ పని జరుగడం విచారకరం. వారిపరారీకి పరికైనవారిని కఠినంగా శిక్షించమని డి. యస్. పి. గారిని కోరుతున్నాము.

## తిక్కన జయంతి

ప్రోగ్రెసివ్ యూనియన్ యాజమాన్యమున ఏటా జరిగే తిక్కన జయంతి మహోత్సవము 26-2-51 తేది శుక్రవారం జరుగనున్నది. శ్రీ తిక్కవరపురామిరెడ్డిగారిచే తమ తండ్రిగారి పేర వార్షికంగా సమర్పించు రు 116 ల బహుమానం ఈ దఫా మైసూరు యూనివర్సిటీ తెలుగు ఉపన్యాసకులు శ్రీ [illegible] గారికి సమర్పింప యుద్దేశింపబడినది.

## బస్సుప్రమాదము

12 తేది మధ్యాహ్నాము మైపాటినుండి నెల్లూరుకు వస్తున్నబస్సు నారాయణరెడ్డిపేటకు పడమరగా కోవూరుపాడు చీలుకోడ్డువద్ద స్టీరింగు

పూడిపోవుటచే చెట్టుకుకొట్టుకొని చాలామందికి దెబ్బలు తగిలినవి. డ్రైవరుకు, ఇందుకూరుపేట గోవిందయ్య కుమారునికి బలమైన గాయాలు.

## బోరింగు సెట్లు

నెల్లూరుజిల్లకు చేతితో పనిచేసే 8 బోరింగు సెట్లు సరఫరా చేయబడినవి. ఇందులో ప్రాక్టికల్ కగైరానిమిత్తం 4 సెట్లు డి. డబ్ల్యు. డి. డిపార్టుమెంటువారి స్వాధీనములో వుండిపోయినవి. మరొకటి ఇందుకూరుపేటలో ములకపాటి లక్ష్మీనరసయ్యకు పాతాళగంగ ఏమైన పడుతుందా అనే పరిశీలనలోవున్నది. ఇంకొకటి నాయుడుపేటలో వున్నది. మరొకటి చెడిపోయినా వినాయకరావు ప్రొప్రయిటరుకు పని చేస్తున్నది. ఇంకొకటి కావలిలో కనుమర్ళ సుబ్బరామయ్య డాక్టరు చేతిలోవున్నది

వీటిలో ఏమైనా ఒకటి రెండు భూదరెకి మెట్ట ప్రాంతాలలో మంచినీటి వుపకారానికి సహాయపడడం అవసరం.

## కలరా

8 తేది మొదలు 15 తేది సాయంకాలం వరకు నెల్లూరు పెద్దాస్పత్రిలోచేర్చబడ్డ (టౌన్ తోకలిపి) 56 మందిలో 9 మంది మాత్రం చనిపోయ్యారు.

## ధాన్యం పట్టుబడుట

14-2-52 తేది తహశీలుదారు నారాయణరావుగారు, పేదూరుఫిర్కా సప్లయి ఆఫీసరుగారు రాత్రి 12 గంటలకు కొండాయిపాళెం గ్రామములో బ్లాకుమార్కెటులో పోతూవున్న నాలుగు పుట్ల వెలుగొలుకులు వడ్లను పట్టుకొన్నారు. మదుమనూరు కాపురస్తులు నీలం రంగయ్య, పెంచెలురెడ్డి, ఉప్ప చినరామయ్య అనువారలు కొండాయిపాళెం బత్తుల నరసయ్య, కనుపర్తిపాడు గ్రామ కాపురస్తుడు చింతలపల్లి శంకరరెడ్డియొద్ద పుట్టి 1 టింటికి 225 రూ|| చొప్పున కొన్నారు. అమ్మినవారు, కొన్నవారు నేరం ఒప్పుకొన్నట్లు తెలుస్తూవున్నది.

* * *

లోగడ నారాయణరావుగారు పట్టుకొన్న బెల్లంకేసులో, స్టోనహోసుపేట వర్తకుడు చిన్న సుబ్బయ్య వగైరాలమీద కేసు శాక్షణ కాంది నెల్లూరు 'బాకయి' గారి కోర్టులో తే 13.2.51 ది చార్జిషీటు దాఖలైనట్లు తెలుస్తున్నది.

—కొరత రేవ పేటలో

## న్యూ ఇండియా డైరీ

ప్రపంచ విఖ్యాతి కెంచిన భారతభీమా కంపెనీయైన 'న్యూ యిండియా' వారు పంపిన 1951 డైరీ కృతజ్ఞతతో స్వీకరిస్తున్నాము.

ఈ డైరీ 1/4 క్రౌన్ సైజులో, లెదర్ బైండులో, విలువైన కాగితంలో చక్కగా తయారు చేయబడింది.

ఇందులో భారతదేశానికి సంబంధించిన ప్రతి చిన్న వివరంగూడా పొందుపరచబడింది. ఇంత ఎక్కువ సమాచారాలతో మిక్కిలి అందంగా తయారైన డైరీ భారతదేశంలో యిదే మొదటిదేమో! భారతదేశ మహుగ్రియాహాన్ని ప్రతిబింబింపచేసేయీడైరీ దేశీయులకే గాకుండా, విదేశీయులకు కూడా ఎక్కువ వుపయుక్తంగా వుండగలదు. ఇంతటి శ్రద్ధతో, అందంగా, వివరపూర్ణంగా తయారుచేసిన 'న్యూ యిండియా' వారిని మేముభినందిస్తున్నాము.

## నెల్లూరుకు న్యూ ఇండియా బ్రాంచి ఆఫీసు

న్యూ ఇండియా అస్యూరెన్సు కంపెనీవారి బ్రాంచి ఆఫీసు ఫిబ్రవరి 1 తేది నెల్లూరు లో స్థాపించబడింది. ఇలాటి పెద్ద సంస్థ బ్రాంచి యిక్కడ స్థాపించబడటం యిదే ప్రథమం.

దీనికి మన వై. వి. రెడ్డిగారు మేనేజరుగా వుంటారు. వై. వి. రెడ్డిగారు యీ కంపెనీలో 1933 లో చేరి, అనాటినుండి యీనాటివరకు దానితోనే పనిచేస్తూ 1949 లో ఆంధ్రదేశం బ్రాంచి విజయవాడలో స్థాపింపజేసి, దానికి మేనేజరుగా వుంటూ, యిప్పుడు నెల్లూరుతో కొన్ని జిల్లాలను కలిపి రెండవ బ్రాంచి పెట్టుటకు కారకులైనారు.

విజయవాడనుండి వై. వి. రెడ్డిగారు వచ్చు సప్పుడు గత 30 తేది శ్రీ చెరకువాడ లక్ష్మీనరసింహం పంతులుగారి అధ్యక్షతన మిత్రులు కొందరు వీడ్కోలు సన్మానం జరిపి, శ్రీ రెడ్డిగారి సేవను ప్రశంసించారు.

నెల్లూరు బ్రాంచి, రెడ్డిగారి ఆధిపత్యాన త్వరలోనే అభివృద్ధియై ప్రథమశ్రేణిలో నిలువ గలదని ఆశిస్తున్నాము.


వస్తూంది! త్వరలోనే!!

ఆంధ్రప్రజానీకానికి అపూర్వ కానుక

కళ్యాణీప్రొడక్షన్సువారి మహత్తర సాంఘిక చిత్రం

— జమీందార్ —

( తెలుగు )

— దర్శకులు —

డి. యోగానందం, ఎస్. డి. మూర్తి.

సంభాషణలు
పాటలు
వేదాంతకవి

నిర్మాతలు
సి. తిమ్మరాయప్ప
E. రామిరెడ్డి

రికార్డింగు స్టుడియో
రేవతి

సంగీతం
సుసర్ల దక్షిణామూర్తి
[సంసారం ఫేమ్]

సౌండ్
రంగస్వామి

— ఇతర వివరములకు —

కళ్యాణీ ప్రొడక్షన్సు

6, హబీబుల్లారోడ్, టి. నగర్ మద్రాసు 17.



డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియున్ను బలమున్ను

ఆరోగ్యము నిచ్చును.

ప్రతి ఒక్కరు చదువతగినది!

వాహిని

[జాతీయ వారపత్రిక]

స్థాపకులు : ఆచార్య రంగా,
సంపాదకులు: గొట్టిపాటి వెంకట సుబ్బయ్య, గోవాద పరంధామయ్య.

★

రైతుసమస్యలు – రాజకీయవిమర్శలు, కథలు – జానపద గేయాలు మొదలగు అనేక విషయాలతో వెలువడు ఉత్తమ వారపత్రిక.

సంవత్సరచందా రూ 10/- లు
విడి ప్రతి 0—3—0

వివరాలకు :

'వాహిని'
పూర్ణానందపేట – విజయవాడ 2.

# జమీందారీ సమస్యలు

## కుడితిపల్లె కొంప మునిగింది

### 30 ఎకరాలకు రు 6600 లు శిస్తట!

నెల్లూరు తాలూకా కుడితిపల్లె గ్రామంలో యకరము 1-కి 6,7,8 రూ లశిస్తున్నది. అక్కడనే యకరము 1-కి 7 తూముల ధాన్యము నిర్ణయించబడినది. అనగా ఎకరానికి 70 రూ. రేటు అన్నమాట. ఆవిధంగా 3 సంవత్సరాలకు కట్ట వలసినట్టు ఏర్పడ్డది. అనగా మా లెక్క శిస్తు యకరము 1-కి 210 రూ. లు అయిందని అర్థము. అనగా 30 ఎకరాలకు 3 ఏండ్లకు 6600 రూపాయలు వచ్చినట్లు శిస్తు చెల్లించవలసి వచ్చింది. ఈ భూటకు దారకంలేని రైతులు ఈ కిస్తూట్టి ప్రతి కలరా? కొంప గోడి అమ్మిన శిస్తులు వర్లేకేమురా! రివిన్యూమంత్రిగావుండిన శ్రీ వెంకట్రామారావుగారు ధాన్యపు శిస్తులు గ్రామాల రైతుల కొంపలు భగ్గునమండ పెట్టినాడయ్యా!

"ఏదీ గతిమారు రంగా!" కాదు, "ఏదీ గతిమారు గోపాలరెడ్డిగారూ!" కాదు, ఏదీ గతిమారు సీతారామిరెడ్డిగారూ!"

# ★ లోకాలోకనం ★

[3 వ పేజీ కొరవ]

మరో రాజకీయాన్ని ప్రతిపాదించపోతున్నవి. దానిపై చర్చలు జరిగేవరకు దాని వైఖరం ఎట్లుండేదన్నదో ఇప్పుడప్పుడే తెలియదు.

ఏది ఏమైనా— కాశ్మీరు సమస్యవిషయంలో ఇండియావాదం ఆదినుండి ఒక్కటే. "కాశ్మీర్ ఇండియాలో చేరినా దే ప్రకటించబడినది; కాశ్మీర్ భవిష్యత్తు జనవాక్య నిర్ధారణాను గుణ్యంగా నిర్ణయం కావలెనని. అట్టి జనవాక్య నిర్ణయానికి పాకిస్థాన్ కల్పిస్తున్న అవరోధాలను తొలగించి, సదవకాశాలు కలుగ జెయ్యదమే!" దీనినే జవహర్లాల్ గతవారం పార్లమెంటులో పునరుద్ఘాటించినాడు.

○

"బాల్కన్ కూటం ఐరోపా శాంతిపాలిటి గోరీదొడ్డి" అనే నానుడి ఒకటి పాశ్చాత్య దేశాలలో పరివ్యాప్తమైవుండి—

ఐరోపాలో ఏ యుద్ధంవచ్చినా దానికిగల కారణాలలో బాల్కన్ దేశాలసమస్య ఒకటి ప్రముఖమై వుండడంవల్ల మామూలు.

మూడో ప్రపంచయుద్ధం ముంచుకు వస్తుందను కొంటూవున్న ఈనాడు కూడా బాల్కన్లలో అగ్గిడిపాగలు భుగ భుగ మంటున్నవి–గ్రీస్టి వరంగా, ఇటీవల ఇటలీ యూగోస్లావియాల నడుమ జరిగినరాజీ ఒడంబడిక, కమ్యూనిస్టు దేశాలలో కొంత కలవరాన్ని కలిగించింది. ఈ రాజీ ఒనగూడటం రాజకీయంగా అమెరికాకు ఒక ఘన విజయం. అమెరికానుండి ఆర్థికసహాయం పొందిన యూగోస్లావియా ఇక రాజకీయంగా కూడా అమెరికాకు అమ్ముడు పోతుందనే అభిప్రాయం రష్యాకు గాఢంగా కలిగింది. అట్టి యూగోస్లావియాను ఎట్లయినా వంచించ పోయినట్లయితే, బాల్కన్లలో రష్యా పలుకుబడి బాగా దెబ్బతిన డమేగాక, రాబోయే యుద్ధంలో యూగోస్లావియా, అమెరికాకు ఒక ఘనమైన సైనిక పీఠంగా మారిపోవచ్చును కూడా.

కాగా యూగోస్లావియాపై దెబ్బతీయాలని రష్యా ఎత్తులువేగావుంది. హంగెరీ, రుమేనియా, జకోస్లవేకియాలనుండి ఒక్కమాటుగా సైనికదళాలను కదిల్చి, యూగోస్లావియాపై "వానిజ్య ఒడంబడికల భగ్నం" పేరిట దెబ్బతీయడము, ఆకేసమయాన పత్రికలద్వారాను, రేడియో ద్వారాను, యూగోస్లావియాపై ప్రచారాన్ని ప్రారంభించడము. ఈ రెండూ ఒక్కమాటుగా జరుగాలని. అసలు, ఈ వసంతకాలములోనే ప్రారంభం కావాలని రష్యన్ మిలటరీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారట!

రష్యానుండి ఇట్టిదెబ్బతైబడిన నాడు యూగోస్లావియా ఘూరకుంటుందనుకోవడం పొరపాటు. గెరిల్లా యుద్ధంలో యూగోస్లావియన్లకు పెట్టింది పేరు. గత యుద్ధంలో వారు అశక్తతోనే విజయాన్ని ఆర్జించారు. 'టిటో' ప్రభుత్వాన్ని పడగొట్టాలని రష్యా జరిపిస్తూవున్న రహస్య యత్నాలన్నిటిని యూగోస్లావియనులు ఇంత వరకు సాగలోకూడా రానీయకుండా అణిచివేశారు. అట్టి అపారమైన శక్తియుక్తులుగల యూగోస్లావియనులు తమదేశంపై రష్యా ఎఱ్ఱసైన్యాలు ఎత్తివచ్చినట్లయితే, వాటితో తలపడి యుద్ధంచేయక తప్పుతుందా!

గెరిల్లా యుద్ధ చర్యలలో కమ్యూనిస్టులకు (ఎఱ్ఱసైన్యాలకు) ఒక ప్రత్యేక విశిష్టతవుంది. రెండో ప్రపంచయుద్ధకాలంలో రష్యా, యూగోస్లావియా సైన్యాలుకలిసి కట్టుగా అట్టియుద్ధాన్ని చేసివున్నాయి. ఇక రాబోయే యుద్ధంలో ఆ ఇరువురు సంకోపసందులులవలె సమరవ్యాపారకలాపాలకు పూనుకొంటారన్నమాట! ఇది చూడటానికి చిత్రంగావున్నా ప్రపంచ కమ్యూనిస్టుల నందరిని కలవరపరచగల పెద్ద సమస్య అనే మాట నిజం.

యూగోస్లావియాపై యుద్ధానికి దొరకొనే కల్పంలో, యూగోస్లావియాకు సైనికంగా సహాయపడాలని, బ్రిటన్ ఫ్రాన్సులను అమెరికా ఒత్తిడిచేస్తున్నది. వాణిజ్య ఒడంబడికలనుబట్టి ఆ రెండు దేశాలు అమెరికా ఒత్తిడికి అంగీకరించకపోవు;

మొత్తంమీద, ఇటు ఆసియా రంగంలోవలె, అటు బాల్కన్లలోకూడా పరిస్థితులు నానాటికి విషమిస్తున్నాయి. మూడో ప్రపంచయుద్ధానికి ఐరోపాలో నాందిపాడునది యూగోస్లావియాయే అయితే అందు ఆశ్చర్యపడవలసిన విషయం వుండదు.

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి

అందాన్ని ఆనందాన్ని
రెంటినీ యివ్వగలదిం



గుండాల వెంకటసుబ్బారెడ్డి & సన్సు
నగలవర్తకులు
చిన్నబజారు — నెల్లూరు



కురులఅందానికి
పొడుగుకు
బ్రింకో
డికేటర్
హెయిర్ఆయిల్
(వెజిటబుల్)
బ్రమ & కో
మదరాసు 1.

నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును.

'నేతాజీ ఆమ్లా' హేరాయిల్
చల్లదనము నిచ్చును – కండ్లు మంటలు పోగొట్టును
అధికశ్రమ – వేడివలనకల్గు తల – మాడు నొప్పులను పోగొట్టును
వనమూలికలతోకలిసి సువాసన చేర్చబడియున్నది.
అన్ని షాపులలో దొరకును
ఏజంటు: సీతారాం జనరల్‌స్టోర్సు ఏజన్సీస్,
బెజవాడ - సికింద్రాబాద్ - బరంపురం

కాకర్ల
రామసుబ్బయ్యగారి
పక్షవాతనివారణడిపో!
మా "భువనేశ్వరిగుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, రుద్రవాతం, చచ్చు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో ట్రేడుమార్కుగల ఔషధములనే వాడుడు. వ్యాధి వివరము తెలుపుడు - యింతకుమించినది ప్రపంచములో లేదు—
8 రోజులకు ఔషధము రు 7-0-0 లు ★ ప్యాకింగ్‌పోస్టేజి వేరు.
"ఆయుర్వేదకేసరి" – "వైద్యవిశారద" "కవిరాజ్" కాకర్ల వెంకటప్పయ్య,
పక్షవాత స్పెషలిస్టు (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 222, కాకర్లవారివీధి– నెల్లూరు

## విజయవాడలో శ్రీ రామానందయోగి



నెల్లూరుతాలూకా, వరకవిపూడి గ్రామంలో గత ఆగష్టులో పదిరోజులు, నెల్లూరులో గత సెప్టెంబరులో పదిరోజులూ భూగర్భ సమాధిలో ఉండి వేలాదిప్రజలను విస్మయానందములలో ముంచియెత్తిన శ్రీ రామానందయోగిని సందర్శించ డానికి విజయవాడలో వేలాదిప్రజలు కుతూహలంతో వస్తున్నారు.

కృష్ణానది ఒడ్డున, బాపూజీ అస్థినిమజ్జనం జరిగిన ప్రదేశంలో శ్రీ రామానందయోగి యోగ సమాధిలో ప్రవేశించారు. 8 తేదీ ఉదయం 10 గంటలకు, 4 అ. వెడల్పు, 9 అ. నిడివి 8 అ. లోతుగల బిలంలో ప్రవేశించి, 12 తేదీ ఉదయం 8 గం. కు మరలా బిలమునుండి వెలువడి, వారి సందర్శనార్థం వచ్చిచేరిన లక్షలాది ప్రజలకు సందర్శన మిచ్చారు.

మునిసిపాలిటీ ఛైర్మన్ డా॥ చలపతిరావు గారు, కోఆపరేటివ్ రిజిస్ట్రారుగారు, ఇంజనీరు గారు, ఎర్నేని సుబ్రహ్మణ్యంగారు. సర్వోదయ మేళా కార్యక్రమంలో సంవచ్చియుండిన శ్రీ కనూ గాంధీగారలు రామానందయోగిగారి జీవసమాధిని సందర్శించారు.

విజయవాడలో రామానందయోగినిగూర్చి ప్రజలలో విశేషంగా చెప్పుకొంటున్నారు.

శ్రీ యోగి సందర్శనార్థం వచ్చిన ప్రజానీకంలో తొక్కిడిలేకుండా ఆంధ్రరాష్ట్రసేవాదళంవారు ప్రశంసనీయమైన పాత్ర నిర్వహించారు. —మా. వి.

---

### చిత్తూరు డి॥ మునసబ్ కోర్టులో

E. P. 285 of 50 O. S. 572 of 48.

గల్లాల చెంగల్ రాయుడు —వాది.

మైనర్ యస్. లక్ష్మమ్మ —ప్రతివాది.

ప్రతివాది భూములు చంద్రగిరి తా॥ గానిగ పెంటలోనివి చిత్తూరు డిస్ట్రిక్టుమునసబ్ కోర్టులో 9-4-1951 తేది పుదయం 11 గంటలకు బహిరంగముగా వేలంవేయబడును. వేలములో సవాలు చేయువారు సవాలుచేయవచ్చును. సేల్ ప్రోక్ల మేషన్ కోర్టులో కొరకును.

—టి. యస్. నరసింహాచారి—వాదివకీలు.

జమీన్ రైతు

| | |
|---|---|
| సంవత్సరం చందా | 10—0—0 |
| అర్ధ సం॥ర చందా | 5—0—0 |


16-2-51 నెల్లూరు శ్రీ వినాయకలో శుక్రవారం

మొదటిఆట 6—15 గం॥కు * శోభనాచలవారి * రెండవఆట 10—15 గం॥కు

నాగేశ్వరరావు, అంజలి. ❖ తిలోత్తమ ❖ సూర్యప్రభ, కనకం.

17—2—51 తేదినుండి

ప్రతిరోజు 3 ఆటలు

మొదటి ఆట 3 గంటలకు

రెండవ ఆట 6—30 ,,

మూడవ ఆట 10—0 ,,

ప్రతిరోజు రిజర్వుడు (1-6-0). కుర్చి (0-13-0) తరగతులకు హాలువద్ద ఉ॥ 9 నుండి, మ॥ 12 వరకు అడ్వాన్సుగా టిక్కెట్లు అమ్మబడును.

★ ఏ ఆటకిచ్చిన టిక్కెట్లు ఆ ఆటకు మాత్రమే చెల్లబడును గాని, యింకొక ఆటకు చెల్లబడవు.

నేడే మొదలు

ఆంధ్రదేశమందంతటా



శోభనాచల వారి....

మహోజ్వలముగా నిర్మింపబడిన మహత్తర జానపద చిత్రము....

తిలోత్తమ

డైరెక్టరు... మీర్జాపురంరాజాగారు

అంజలీదేవి...నాగేశ్వరరావు... సూర్యప్రభ...కనకం....

### తెనాలి డి, ము. కోర్టులో

O. S. No. 291 of 1950

నెమలిపూరి నమ్మయ్య ... —వాది.

(1) శింహాద్రి పెంచమ్మ (2) యూ జగ్గయ్య (3) యూమంగయ్య (4) శృంగారపు అంకమ్మ —ప్రతివాదులు.

వాది మీమీద డిక్రీ కేవలం గైరా హాజరుగా పరిహారంల నిమిత్తం దావా తెచ్చి మీకు నోటీసులు చేయించగా ముట్టనందున తిరిగి పబ్లికేషన్ నిమిత్తం 22-2-51 తేదికి వాయిదావేసినారు. గాన వాయిదారోజు పగలు 10 గం॥కు కోర్టుగాని వారియెదుట హాజరై ఆక్షేపణలు విశదపర్చుకొనవలెను. లేనియెడల యుక్సపార్టిచేసి వాదిపక్షం తీర్మానించెదరు.

—అబ్బిరాజు రామసుబ్బారావు, వాదితరపు అడ్వకేటు.

### ప్రకటన

10-2-1951 తేదీ మొదలు తమిళనాడు పర్మినెంటుఫండులో నా నౌకరీ — నా ఫవర్ ఆఫ్ అటర్నీకి రాజీనామా యిచ్చినాను. కాన పై తేదిమొదలు నాకు - ఆ ఫండుకు యేలాంటి సంబంధములేదని ఇందుమూలం గా తెలియచేయడమైనది. — ఆర్. వి. రమణయ్య.

వెంకటగిరిటవున్, 15-2-51.

Printer & Publisher N. Sreeramamurthy Zamin Ryot Power Press, 170 Thipparajuvari St. Nellore.